www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -289 ఆదివారం 25 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**

న్యూఢిల్లీ **జనవరి 24 ,ప్రజావినికిడి,**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో...



## త్వరలో 31 జిల్లాల్లో కూడా

# ఫోరెన్సిక్ ఆడిట్

## ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు

**ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు**
**జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు**
**ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



హైదరాబాద్, **జనవరి 24 ,ప్రజావినికిడి,**
ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాధమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. మిగతా 2లో...

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి**
**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**
**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**జనవరి 24 ,ప్రజావినికిడి,**
భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక మిగతా 2లో...

## 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

**వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్**
**ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం**
**9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్ బీయు సమ్మెకు పిలుపు**




## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

**రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు**



హైదరాబాద్, **జనవరి 24 ,ప్రజావినికిడి,**
నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందంమిగతా 2లో...

## ఇద్దరూ దోపిడీ దారులే

**సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**ఎపిని మించి సింగరేణి గనుల దోపిడీ**
**మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్, **జనవరి 24 ,ప్రజావినికిడి,**
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనులమిగతా 2లో...



## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు

# కేటీఆర్ లీగల్ నోటీసులు

**వెంటనే తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**
**నిరాధార, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్**
**బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆగ్రహం**

హైదరాబాద్ **జనవరి 24 ,ప్రజావినికిడి,**
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్ వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆల్ లీగల్ నోటీసులు పంపించారు. బీజేపీ నేతలకు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలుమిగతా 2లో...




## నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

### మంటల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు!

**ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు**
**రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్, బాహుబలి క్రెయిన్, రోబో**
**సహాయక చర్యల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, మెడికల్, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది**
**16 ఫైరింజన్లు, 20 ట్యాంకర్ల వినియోగం**
**భారీ పోలీస్ బందోబస్తు**
**రాత్రి వరకూ అదుపులోకి వచ్చిన మంటలు**

సుల్తాన్‌బజార్ **జనవరి 24 ,ప్రజావినికిడి,**
హైదరాబాద్ నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. లోపల ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు చిక్కుకున్నారు. మంటలు వ్యాపించడం.. పొగ కమ్ముకోవడం రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకంగా మారింది. మిగతా 2లో...





## శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

**రూ.700 కోట్లతోప్లంజ్ పూల్ పనులు**
**మరో రూ. 90 కోట్లతో మరమ్మతులు**

అమరావతి, **జనవరి 24, :**
ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ప్రధాన జలవనరుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టునుద్యాం రిహాబిలిటేషన్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రామ్ (డ్రిప్-2) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదనఅమల్లోకి తీసుకు రావాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ)మిగతా 2లో...

## సింగరేణి విచ్చిన్నానికి బీఆర్ఎస్ కుట్ర

**టెండర్ల వివాదంలో సీఎం బామ్మర్ది పేరిట తప్పుడు ప్రచారం**
**ఆ పార్టీ కోరితే 2014 నుంచి నేటి వరకు విచారణ : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్ **జనవరి 24 ,ప్రజావినికిడి,**
సింగరేణి విచ్చిన్నానికి బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. శనివారం హైదరాబాద్ లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వస్తున్న కథనాలను కొట్టి పారేశారు. బీఆర్ఎస్‌తో పాటు ఓ పత్రికాధిపతి అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎవరి కండ్లల్లో ఆనందం చూడాలని రాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పత్రిక రాసిన కథనాన్ని రక్తి కట్టిస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయడం,మిగతా 2లో...



# త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఎసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విచ్ఛిన్నానికి బీఆర్ఎస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆ వెంటనే విచారణకు ఆదేశించడాన్ని తాను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఆ పార్టీ కోరితే 2014 నుంచి నేటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కేటాయింపులపై విచారణకు ఆదేశించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. సింగరేణి టెండర్లు, వాటికి సంబంధించిన ఫైళ్లు తన వద్దకు గానీ, రాష్ట్ర ప్రభుత్వం వద్దకు గాని రావని భట్టి స్పష్టం చేశారు.

పారదర్శకంగా సేవలందించేందుకు సంస్థకు చెందిన బోర్డు స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థ విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారనీ, రాజకీయ జోక్యానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. నైని కోల్ బ్లాక్ టెండర్లలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బామ్మర్ది సుజన్‌రెడ్డికి చెందిన శోధా కన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్‌కు సంబంధం ఉందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణా నికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను ఆయన ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదనీ, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలుల్లోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధానంలో వచ్చిన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ విధానంలో ఈ పద్ధతే అమల్లో ఉందని భట్టి తెలిపారు.

కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు సైట్ విజిట్ అనేది మేం పెట్టిన కొత్త నిబంధన కాదన్నారు. 2018, 2021, 2023లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్ (సీఎంపీడీఐఎల్ ) రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్‌లోనే ఉందని స్పష్టం చేశారు. అలాగే ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్‌లోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏండ్లుగా అమల్లో ఉందని గుర్తు చేశారు. సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపర్చారన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇదే విధానాన్ని దేశవ్యాప్తంగా అనేక సంస్థలు అమలు చేస్తున్నాయని వివరించారు.

### వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తనపై చేసిన ఆరోపణలు చేసిన పత్రిక వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని భట్టి డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆ రాతలు వ్యక్తిత్వ హననం జరిగినవిగా భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది శాశ్వత ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. 40 ఏండ్లుగా రాజకీయాల్లో విలువలు కలిగి ఉన్న నా వ్యక్తిత్వంపై దాడి చేయడం బాదించిందని పేర్కొన్నారు. తప్పుడు రాతలతో సంస్థలోని కార్మికులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ”సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది” అని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని వారి చెమటని స్వయంగా చూశాననీ, గద్దలను, రాబందులను, పెద్దలను వాలనివ్వనని భట్టి అన్నారు. సంస్థను కాపాడేందుకు తమ ప్రభత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లోపల ఉన్న వారి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెస్క్యూ టీం శనివారం రాత్రి కూడా సహాయక చర్యలు కొనసాగించింది. రాత్రి 10 గంటల వరకు మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ కమ్ముకోవడంతో సిబ్బందికి లోపలికి వెళ్లడం ఇబ్బందిగా మారింది. అబిడ్స్ జీపీఓ నుంచి నాంపల్లి వెళ్లే దారిలో నాలుగు అంతస్తుల్లో సాయి విశ్వాస్ చాంబర్స్, ఫర్నీచర్ క్రిస్టల్, ఫర్నీచర్ క్యాసిల్, శుభ్ ఫర్నీచర్స్ పేర్లతో దుకాణాలున్నాయి. సెల్లార్‌ను గోదాంగా ఉపయోగిస్తున్నారు. గోదాంలో అట్టలు, చెక్కలతో చేసిన ఫర్నీచర్, ఫోమ్, థర్మకోల్, ప్లాస్టిక్‌తోపాటు ఇతర సామగ్రిని నిల్వ చేశారు. అయితే శనివారం మధ్యాహ్నం 12:30గంటల సమయంలో సెల్లార్ నుంచి పొగలు వచ్చాయి. అది ఎవరూ గుర్తించకపోవడంతోపాటు క్షణాల వ్యవధిలో భారీగా మంటలు వ్యాపించాయి.

దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆందోళనకు గురైన స్థానికులు, సమీప దుకాణాదారులు వెంటనే అబిడ్స్ పోలీసులతోపాటు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతం అంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సెల్లార్ అంతా ఫర్నీచర్ ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు కష్టంగా మారింది. దాంతో బాహుబలి క్రెయిన్, జేసీబీతో ఫర్నీచర్ తొలగించారు. పై అంతస్తు వరకు బాహుబలి క్రెయిన్ సహాయంతో సుత్తెలతో అద్దాలను పగలగొట్టారు. ఇరుకైన గల్లిలో పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపిచడంతో ఎన్‌డీఆర్ఎఫ్, సివిల్, ర్యాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దించారు. సెల్లార్‌లో ఓ పక్క నీరు చేరడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చిన్న బోట్ ద్వారా లోనికి వెళ్లాల్సి వచ్చింది. రోబోను సైతం లోనికి పంపించి కెమెరాల సహాయంతో సెల్లార్‌లోని పరిస్థితిని అంచనా



వేసేందుకు అధికారులు ప్రయత్నించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు 16 ఫైరింజన్లు ఉపయోగించారు. దాదాపు ఐదు వరకు అంబులెన్స్‌లు, వాటర్‌బోర్డు నుంచి 20 నీళ్ల ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు.

పిల్లలను సురక్షితంగా కాపాడేందుకు..

దుకాణం యజమాని సంతోష్ కొన్నేండ్లుగా ఫర్నీచర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అందులో వాచ్‌మెన్‌గా మాల్‌కు చెందిన యాదయ్య, లక్ష్మి దంతులుంటున్నారు. వారికి అఖిల్(7), ప్రణిత(11) సంతానం. అంతా కలిసి సెల్లార్‌లోనే నివాసముంటున్నారు. పిల్లలు స్థానిక స్కూల్‌లో చదువుతున్నారు. నాంపల్లి సుభాన్‌పూర్‌కు చెందిన మాహ్మద్ హుస్సేన్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. శాస్త్రీపురానికి చెందిన సయ్యద్ ఆబీద్ కూడా శుభ్ ఫర్నీచర్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే ఉదయమే యాదయ్య, లక్ష్మి దంపతులు పిల్లలను సెల్లార్‌లో ఆడుకోవాలని చెప్పి బయటకు వెళ్లారు.

మధ్యాహ్నం సెల్లార్ నుంచి దట్టమైన పొగ వస్తుండటాన్ని గమనించిన సయ్యద్ ఆబీద్, మహ్మద్ హుస్సేన్, మేనేజర్ ఇంతియాజ్ పిల్లలను రక్షించేందుకు లోపలికి వెళ్లారు. అప్పటికే మంటలు, పొగ కమ్ముకోవడంతో వారు కూడా అందులో చిక్కుపోయారు. వారితో పాటు స్వీపర్‌గా పనిచేస్తున్న 60 ఏండ్ల వృద్ధురాలు సైతం సెల్లార్‌లో ఉండిపోయినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. బాహుబలి క్రెయిన్, జేసీబీల సహాయంతో భవనంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది. గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో లోపల ఉన్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

పరిశీలించిన హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్

ప్రమాద సమయంలో నాలుగు అంతస్తుల భవనంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నట్టు అనుమానిస్తున్నామని హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్ తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో కలిసి ప్రమాద తీవ్రతను పరిశీలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో అందులో ఉన్న వారు బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ విచారిస్తామని తెలిపారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనాలను దారి మళ్లించామన్నారు. మంటలను అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని ఫైర్ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ తెలిపారు.

నిబంధనలకు విరుద్దంగా సెల్లార్‌లో స్టాక్‌ను నిల్వ చేశారన్నారు. లోపలికి వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ ఉండటం వల్ల సెల్లార్‌లోకి వెళ్లలేకపోతున్నామన్నారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు మరో రెండు గంటలు పట్టొచ్చని చెప్పారు. ఇప్పటికే సెల్లార్‌లోని ఫర్నీచర్ మొత్తాన్ని రెస్క్యూ టీమ్ ధ్వంసం చేసిందన్నారు. సంఘటన స్థలంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనా, జాయింట్ సీపీ డేవీస్ జోయేల్, డీసీపీ, హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ ఏంహెచ్‌వో డాక్టర్ పద్మజాతోపాటు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య, విద్యుత్‌శాఖ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

### వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్

### ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం

### 9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్ బీఏ సమ్మెకు పిలుపు

**జనవరి 24 ,ప్రజావినికిడి,**

వారానికి 5 రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రధాన బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ) ప్రకటించింది. ఈ సమ్మె కారణంగా ఆ రోజు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఎన్డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం, జనవరి 26 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు ఈ సమ్మె జరగనుంది.తొమ్మిది బ్యాంకు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యూఎఫ్ బీయూ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్-1947 ప్రకారం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), చీఫ్ లేబర్ కమిషనర్, ఆర్థిక సేవల విభాగానికి (డీఎఫ్ఎస్) సమ్మె నోటీసు పంపింది. బ్యాంకులకు అన్ని శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించి, 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని యూనియన్లు స్పష్టం చేశాయి.

ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని యూనియన్లు గుర్తుచేశాయి. 2023 డిసెంబర్ 7న ఐబీఏ, యూఎఫ్ బీయూ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సిఫార్సు జరిగింది. అయితే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి తుది ఆమోదం లభించడంలో తొమ్మిది నెలలకు పైగా జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే తాము మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని యూఎఫ్ బీయూ తెలిపింది. పనిదినాలు తగ్గినా, మొత్తం పనిగంటలు తగ్గకుండా ఉండేందుకు రోజువారీ పనివేళలను 40 నిమిషాలు పెంచేందుకు కూడా యూనియన్లు అంగీకరించడం గమనార్హం.

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు.యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బడ్జెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలిసింది. గడిచినకొన్నేళ్ళుగా ఈ ప్రతిపాదన డ్యాం సెఫ్టీ రివ్యూ ప్యానల్ (డీడీఆర్పీ) వద్ద పెండింగ్లో ఉంది. రాష్ట్ర పునర్విభజన అనంతరం 31 ప్రాజెక్టులను డ్రిప్ లో చేర్చాలనిజలవనరుల శాఖ కేంద్రానికి నివేదికలు అందించింది.2022లో దేశంలోని అనేక ప్రాజెక్టులను డ్రిప్ -1లోచేర్చినా రాష్ట్రంలోని ప్రాజెక్టులకు చోటు దక్కలేదు.డ్రిప్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనులులేవని డీడీఆర్పీ వాటన్నిటినీ తిరస్కరించింది.శ్రీశైలంతో పాటు ధవళేశ్వరంను డ్రిప్ -2 లో చేర్చేవిషయంపై ఇపుడు కేంద్రం నుంచి సానుకూలతవ్యక్తమైనట్టు సమాచారం. ప్లంజ్ ఫూల్ను పూర్తిగాకాంక్రీట్తో పూడ్చాలని ఎప్పటినుంచో ప్రతిపాదనఉంది. డ్రిప్ నిధులతో ప్లంజ్ పూల్ పనులు చేపట్టేందుకురూ.700 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించినడీపీఆర్ సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉంది. అంతేకాకుండా జలాశయం ఇతర మరమ్మతుల కోసంమరో రూ.90 కోట్ల అంచనా వ్యయ ప్రతిపాదనలుకూడా అమలుకు నోచుకోలేదు. శ్రీశైలంను డ్రిప్ -2లోచేర్చటంతో పాటు నిధులను కూడా విడుదలకు కూడాకేంద్రం ఆమోదం తెలపనున్నట్టు తెలిసింది.ప్రాజెక్టుల పటిష్టత, ఆధునికతల కోసం ప్రపంచబ్యాంక్ అందించే నిధులతో దేశవ్యాప్తంగా కేంద్రజలవనరుల మంత్రిత్వశాఖ డ్రిప్ పథకాన్ని అమలుచేస్తోంది. దేశవ్యాప్తంగాఎంపిక చేసిన డ్యాంలనుడ్రిప్-2లో చేర్చటంలోభాగంగా డ్యాం భద్రతాకమిటీ రెండేళ్ల క్రితం ఏపీలోని శ్రీశైలం, ధవళేశ్వరంప్రాజెక్టులను క్షేత్రస్థాయిలోపరిశీలించింది.

## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు కేటీఆర్ లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.ఇరువురు నేతలు కూడా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. తనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఉద్దేశపూర్వకంగానే వారు తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారని కేటీఆర్ తెలిపారు. రాజకీయాల కోసం వారు దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, అరవింద్‌లకు తన న్యాయవాదులతో నోటీసులను పంపించారు.ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేటీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఆర్జించిందని, సెలబ్రిటీల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ నిన్న ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలను కేటీఆర్ కొట్టిపారేశారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తోందని, అయినప్పటికీ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. ధర్మపురి అరవింద్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆయనకు పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు. డ్రగ్స్ సేవిస్తున్నారని, సరఫరా చేస్తున్నారని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

# ఇద్దరూ దోపిడీ దారులే

(మొదటి పేజీ తరువాయి)

కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 జనవరి 2026

# మై మ్యరేజ్ బ్యూరో భేష్



**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** ఇరు రాష్ట్రాలలోనే కాకుండా విదేశాలలో పెళ్లి సంబంధాలను చూసి దంపతులను ఏకం చేయడంలో మై మ్యారేజ్ బ్యూరో భేష్ అని మై మ్యారేజ్ బ్యూరో చైర్మన్ ముక్కావర సునీల్ అన్నారు.ఈ సందర్భంగా బషీర్ బాగ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,నేటి సమాజంలో అబ్బాయి, అమ్మాయిలకు సంబంధాలను దొరకడం కష్టంగా మారుతున్న తరుణంలో మై మ్యారేజ్ బ్యూరో ద్వారా ఎన్నో సంబంధాలను పెళ్లిల్లు చేసిన ఘనత తమదన్నారు.గత 12 సంవత్సరాల నుండి ఇరు రాష్ట్రాల్లోనే కాకుండా అమెరికా, లండన్ విదేశాలలో ఉండే వారికి కూడా పెళ్లి సంబంధాలు చూడడం జరుగుతుందని అన్నారు.కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంబంధాలు చూడటం జరుగుతుందన్నారు. తమ సంస్థలో పని చేస్తున్న మీడియేటర్‌లకు శాలువాతో సత్కరించి బెస్ట్ అవార్డులను ప్రదానం చేశారు.ప్రతి ఒక్కరిని మ్యారేజ్ బ్యూరో చైర్మన్ అభినందించి మరింత సమాజానికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## చౌదర్ గూడ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 24,** మండలంలోని చౌదర్ గూడ గ్రామంలో శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం మరియు వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. అందులో భాగంగా సర్పంచ్ లక్ష్మీ లింగంకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ లింగం మాట్లాడుతూ గ్రామంలో చాలామంది కంటి సమస్యలతో బాధపడుతూ సొంత పనులు చేసుకోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులకు అవగాహన లేకపోవడం వల్ల సమయానికి వైద్యం అందకపోవడం వల్ల సమస్యలు తల ఎత్తుతున్నాయని అన్నారు.గ్రామ ప్రజలకు కంటి సమస్యలు ఉంటే బయటపడతాయని ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు తాళ్ల జయమ్మ,మాజీ ఉప సర్పంచ్ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సే నో టూ డ్రగ్స్ -ప్ల కార్డుల తో ప్రదర్శన



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**డ్రగ్స్ నివారణపై అవగాహన కోసం తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.' సే నో టూ డ్రగ్స్ 'ప్ల కార్డులు ప్రదర్శిస్తూ రన్ నిర్వహించారు. యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నగరాన్ని డ్రగ్స్ మయం చేసిందన్నారు.కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ నివారణ కోసం కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద,జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,విద్యా సమితి అధ్యక్షులు తారక్ గౌడ్,అనిల్ కుమార్,హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, కొండోజు శ్రీనివాస్, ఈగల్ టీమ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూకు పిలిచి లైంగిక వేధింపులు

### ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ పై ఫిర్యాదు



హైదరాబాద్,జనవరి24**ప్రజావినికిడి,** ఇంటర్వ్యూ కి పిలిచి యువతిపై ఓ కరస్పాండెంట్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఫతేనగర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్ లో చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఫతేనగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కి ఓ యువతి ఈనెల 21న వెళ్లింది. ఆమెకు నెలకు రూ.22 వేల జీతం ఇస్తానని, ఫోన్ కాల్స్ అటెండ్ చేయాలని, విజిటర్లతో మాట్లాడాలని స్కూల్ కరెస్పాండెంట్ చెప్పాడు. తన పీఏగా కూడా ఉండాలని చెప్తూ.. అసభ్యకరంగా ప్రవర్తించినట్లు యువతి పోలీసులకు తెలిపింది. గదికి గొళ్ళెం పెట్టి లైంగికంగా వేధించాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్‌లో రికార్డ్ చేయడానికి ప్రయత్నించగా.. ఫోన్ లాక్కున్నాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. ఘటనపై కేసు నమోదు చేసిన సనత్ నగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# హరిహరపురం కాలనీలో భారీ వ్యాయంతో పార్క్ ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహర పురం కాలనీలో 18,37,400 లక్షలు రూపాయలతో అభివృద్ధి చేసిన పార్కును శనివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దశలవారీగా కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా ప్రతి అభివృద్ధి అలాగే సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకరయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులు కేవీయన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ సురేష్ కుమార్,గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్, దేవాలయ కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు జ్యోతి కుమారి, ధర్మరాజు,రాములు, ప్రభావతి,దేవేందర్, జనార్దన్ స్వామి, సుధాకర్ చారి,శంకర్ నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి మరియు పార్టీ చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురాం నేత, సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రాజకీయ గురువుకు సయ్యద్ ఆఫ్సార్‌కు ఘన సన్మానం

### ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో భూ పోరాటాలు కొనసాగిస్తాం -సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి





**ప్రజావినికిడి,(శంషాబాద్):జనవరి 24,**
సీపీఐ పార్టీ పట్ల నిబద్ధత,నాయకుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచేలా సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి తన రాజకీయ గురువు, సీపీఐ సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఆఫ్సార్‌ను శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువాతో పాదాభివందనం చేసి గౌరవం చాటారు. శంషాబాద్ మండలంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ, తన రాజకీయ జీవితానికి మార్గదర్శకుడిగా నిలిచిన సయ్యద్ ఆఫ్సార్‌ను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పార్టీ కోసం,ప్రజల కోసం పోరాడే తత్వాన్ని తనలో నాటిన రాజకీయ గురువు ఆఫ్సార్ సూచనలు, సలహాలతో భవిష్యత్తులో పార్టీకి మరింత అంకితభావంతో పని చేస్తానని ఆయనకు మాట ఇచ్చానన్నారు. శంషాబాద్ మండలంలోని చారినగర్ భూ పోరాటాన్ని విజయవంతంగా నిర్వహించి పేదలకు పట్టాలు ఇప్పించడంలో సయ్యద్ ఆఫ్సార్ పాత్ర చారిత్రాత్మకమని నర్రగిరి గుర్తు చేశారు. ఎన్నో భూ పోరాటాలకు నాయకత్వం వహించి, పేదల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన ఆయన అనుభవం,ఉద్యమ స్ఫూర్తి తనకు ప్రేరణగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో కూడా సయ్యద్ ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో పేదలు, కార్మికుల హక్కుల సాధన కోసం భూ పోరాటాలను మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని నర్రగిరి స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్యమ పంథాలో ముందుకు సాగుతామని అయన తెలిపారు.

# జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ..

### రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం నేడే మేల్కొందాం.! హిందువులారా.! కదిలిరండి..

### నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ..









**ప్రజావినికిడి,(నాగోల్):**దేశ భద్రత,సామాజిక శాంతి,ధర్మ పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో గణేష్ సేన సహకారంతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ" కార్యక్రమానికి నాగోల్ డివిజన్ కాషాయ కార్యకర్తలతో కలిసి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ బయలుదేరినారు.బంగ్లాదేశ్ అలాగే రోహింగ్యా అక్రమ చొరబాటుదారుల అంశం దేశ భద్రత, స్థానిక వనరులపై ప్రభావం చూపుతోందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ సమస్యపై ప్రజల్లో చట్టబద్ధమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సభ ద్వారా స్పష్టం చేయబడింది.రేపటి తరం భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే సమాజం ఐక్యంగా నిలబడి, శాంతియుతంగా ధర్మ పరిరక్షణ దిశగా అడుగులు వేయాలని ఈ కార్యక్రమం పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,దేశ సార్వభౌమాధికారం, సామాజిక సమతుల్యత, శాంతియుత సహజీవనం కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత.. అక్రమ చొరబాట్ల వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు ప్రజల మద్దతు అవసరం.ధర్మం, శాంతి,ఐక్యత అనే మూల సూత్రాలతోనే సమాజం ముందుకు సాగాలి అని తెలిపారు.ఈ ధర్మ రక్షణ సభలో కాషాయ కార్యకర్తలు పంగ శ్రీకాంత్, పాల్వాయి సంజీవరెడ్డి,సిద్ధల ఐలయ్య,రావుల శ్రీనివాస్ గౌడ్,దప్పు రాజు,బద్దం భాస్కర్ రెడ్డి,చంద్ర శేఖర్, నరేందర్ రెడ్డి,కేశిరెడ్డి పద్మ రెడ్డి,నూకల పద్మ రెడ్డి,నరేష్ గౌడ్, కొండభత్తుల శ్రీనివాస్, మైనం రాజేష్,విజయ్ శంకర్,శివ శంకర్, వినోద్ యాదవ్, సత్తయ్య,మూర్తి,శివ కుమార్,నరేష్ యాదవ్,సంతోష్ కుమార్,గోపాల్ శర్మ, మనోజ్ కుమార్, రాఘవ చారి, మునిందర్,శేఖర్, మహేందర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తండ్రి కెసిఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు

### కెటిఆర్‌పై విరుచుకు పడ్డ మంత్రి వివేక్



మంచిర్యాల,**జనవరి 24 ,ప్రజావినికిడి,** :సొంత చెల్లె కవిత, బావ హరీశ్ రావు, తండ్రి కేసీఆర్ ఫోన్లను కూడా కేటీఆర్ ట్యాపింగ్ చేయించారని మంత్రి వివేక్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు కోటి 25 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేటీఆర్,కేసీఆర్ రిటైర్డ్ పోలీస్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కుంభకోణాల్లో కోట్ల రూపాయల దండుకొని పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు వివేక్. సుమారు 500 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోల్ బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. టెండర్ పక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావాలనే కేటీఆర్, హరీశ్ రావులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి వివేక్ మండిపడ్డారు. కొత్త మైన్స్ వస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుంది.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. త్వరలో రామకృష్ణ పూర్ లో కొత్త మైన్ రాబోతుందని ఆ ప్రాంతానికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.


# ప్రధాన రహదారిపై పావురాల దుర్గంధం

## శ్వాసకోశ సమస్యలతో ప్రజల అవస్థలు...



- -ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన పావురాలు
- -ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై భారీగా పెరిగిన పావురాలు
- -పావురాల వల్ల రోడ్లపై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- - మెట్రో రైల్ పైలట్ లకు తీవ్ర అసౌకర్యంగా మారిన పావురాలు
- -ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతుడడంతో శ్వాసకోశ సమస్యలతో ప్రజల పాట్లు

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఆనందం కోసం, విశ్వాసాలను అనుసరించి పావురాలను పెంచడం, వాటికి ఆహారం అందించడం అనాదిగా వస్తున్న సంప్రదాయంగా మారింది. గతంతో పోల్చుకుంటే నగరాలు, పట్టణాల్లో పావురాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే పావురాలు ఉన్నచోట మనుషులకు అనారోగ్య సమస్యలు వస్తు ప్రాణాంతకంగా మారుతుండడం, వీటితో పోటీ పడలేక వివిధ పక్షి జాతులు కనుమరుగవుతుండడం గమనార్హం. దీంతో ప్రభుత్వం పావురాల పెరుగుదలను నియంత్రించే చర్యలు చేపట్టడం హర్షణీయం. అయితే క్షేత్రస్థాయిలో ఈ చర్యలు ఎంతవరకు సత్ఫలితాలు ఇస్తున్నాయనేది మాత్రం రహస్యంగా మిగిలి పోయిన ప్రశ్న.



### పావురాలతో పొంచిఉన్నా ముప్పు

హైదరాబాద్ మహానగరంలో పావురాల వల్ల ఆయా పరిసరాల్లో నివసించే ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తి, అలెర్జీలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న కబూతర్ ఖానాలను (పావురాలకు దాణా వేసే ప్రాంతం) మూసివేశారు. ఇక పావురాలకు వేసున్న దాణా కుళ్లిపోవడం, పావురాల రెట్టతో దుర్గంధం వెదజల్లడంతో పాటు వాటి శరీరంపై ఉండే సూక్ష్మజీవులు మనిషి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో పావురాల వల్ల అపరిశుభ్రత పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దేశంలో చాలావరకు హైపర్ సెన్సిటివిటీ న్యుమోనైటిస్ కేసులకు పావురాలే కారణమని,పావురాల రెట్టలు,ఈకల నుంచి క్రిప్టోకోకస్,హిస్టో ప్లాస్మోసిస్ లాంటి శిలీంధ్రాలు, బ్యాక్టీరియా, వైరస్, ప్రొటీన్లు విడుదలవడంతో వీటిని పీల్చడం వల్ల వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వృద్ధులు,పిల్లల్లో అలర్జీలు,శ్వాసకోశ సమస్యలు, మెదడువాపు తదితర వ్యాధులు ప్రబలుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### గణనీయంగా పెరుగుతున్న పావురాలు

నగరంలో రోజురోజుకు పావురాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవనాలు, ఆకాశహర్మ్యాలు తదితర ఎత్తైన భారీ నిర్మాణాల్లో పావురాలు గూళ్లు పెట్టుకోవడానికి అనుకూలమైన ప్రదేశాలు. వీటికి సులభంగా దాణా అందుతుండడంతో అటవీ, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే అర్బన్‌లో వీటి సంతతి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. పట్టణాల్లో ఉండే పావురాలు ఏటా ఆరుసార్లు సంతానాన్ని కంటాయి.వీటిని వేటాడే జంతువులు, పక్షులు చాలా తక్కువగా ఉండడంతో నియంత్రణ సహజంగా జరగడం లేదని,దీంతో వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

### పావురాలతో సోకే వ్యాధులు

పావురం రెట్టతో 60 రకాల వ్యాధులకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటి విసర్జకాలు అంటువ్యాధుల్ని కలగజేసే క్రిములకు వాహకాలుగా పనిచేస్తాయి.వీటి ఈకల్లో ఉండే టిక్స్, మైట్స్, పేలు వంటి సూక్ష్మజీవులు హానిచేస్తాయి.

ఒక పావురం ఎగిరినప్పుడు దాని రెక్కలను విప్పడంతో గాలిలో తేలియడే ప్రొటీన్లను విడుదల చేస్తుంది. ఈ ప్రోటీన్లు చాలా రోజుల వరకు గాలిలో ఉంటాయి. మనం గాలితో పాటు వీటిని పీల్చినప్పుడు నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి శ్వాస కోశ సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది.అలాగే వీటి ఈకల మీద 'డాండర్' (చుండ్రును పోలిన) అనే పదార్థం ఉంటుంది.ఇవి ఎగిరినప్పుడు గాలిలోకి చేరి, అక్కడున్న వారికి ఎలర్జీలకు కారణమవుతుంది. ఆయాసం,దగ్గు, ఊపిరితిత్తుల సమస్య ఉన్నవారు వారి పరిసర ప్రాంతాలలో పావురాలు మరింత ప్రమాదకరం.

### పావురాల నియంత్రణ

పక్షులకు సొంతంగా ఆహారం సమకూర్చుకునే లక్షణం ఉంటుంది. కానీ దాన్ని మనమే తగ్గిస్తున్నామని పరిశోధకులు అంటున్నారు. పావురాలకు ఆహారం వేయడం మానేస్తే, అవి జనావాసాల నుంచి దూరంగా వెళతాయని అలాగే, ఇళ్లలోకి రాకుండా తలుపులు,కిటికీలకు నెట్‌లు, అపార్టుమెంట్లకు వలలు వేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లలో పావురాలు రెట్ట వేస్తే కిటికీలు, పైకప్పుల్ని మాస్క్ ధరించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోని అక్కడ క్రిమి సంహారకాలను చల్లాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇళ్లపైన ఉండే వాటర్ ట్యాంకులకు కచ్చితంగా మూతలు పెట్టాలని, అంతేకాకుండా, కబూతర్ ఖానాలను జన సమర్థం ఉండే ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని చెబుతున్నారు.

### ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై కబూతర్ ఖానా

నగరంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో ముఖ్యమైన ఎస్ అర్ నగర్ ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా పావురాల ధాన షాపును నిర్వహిస్తు పరోక్షంగా పావురాల సంఖ్యను భారీగా పెంచేస్తున్నారు.ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న మక్బరా ప్రాంతంలో విచ్చలవిడిగా పావురాలకు ధానా వేస్తుండడంతో రోడ్డు పై వేలకొద్ధి పావురాలు గుమిగూడి ఉండడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అలాగే ప్రతిరోజు వాహనాల కింద పడి పదుల సంఖ్యలో పావురాలు మృత్యువాత పడుతున్నాయి. ఇదిలావుండగా ఈ ప్రాంతమంతా దుర్గంధభరితమై ఉండడంతో స్థానికులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ప్రతిరోజు 2-3 క్వింటాళ్ల ధానాను విక్రయిస్తున్నారంటే ఇక్కడి పరిస్థితిని అంచన వేయవచ్చు. ముఖ్యంగా చాతి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందించే ఆసుపత్రి ముందే శ్వాసకోశ వ్యాధులకు మూలకారణమయే పావురాలకు అక్రమంగా ధానవేసి పెంచి పోషిస్తున్న దళారులపై జీఎచ్ఎంసి అధికారులు కాని, పోలీసుల సిబ్బంది గానీ ఎందుకు స్పందించడం లేదో అర్థం కాని విషయం. పావురాలకు నాన్ వేయడాన్ని నిషేధించినప్పటికి ఏకంగా ప్రధాన రహదారిపై అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పావురాలు రోడ్లపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలిగించడమే కాక మెట్రో రైల్ కు సంబంధించిన విద్యుత్ వైర్లపై వాలడంతో మెట్రో రైలు పైలెట్లకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పావురాలను ఇక్కడి నుండి ఖాళీ చేయించే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

---

# రేడియల్ రోడ్డు నిర్వాసిత రైతులకు సరియైన న్యాయం చేయాలి

### రైతుల పక్షాన నిలబడాల్సిన ఎమ్మెల్యే మౌనం ఎందుకు.? -శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్..









**ప్రజావినికిడి,(శంషాబాద్):జనవరి 24,** శంషాబాద్ కొత్వాల్ గూడ మీదుగా కొడంగల్ వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేడియల్ రోడ్డు భూ నిర్వాసితులు శంషాబాద్ మండల పరిధిలోని నర్ఖూడ, మల్కారం, రామాంజపూర్ గ్రామ రెవెన్యూలోని రైతులు గత పదిరోజుల నుండి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ రేడియల్ రోడ్డు వల్ల మేము పూర్తిగా నష్ట పోతున్నా తెలంగాణ ప్రభుత్వం రైతులకు భూమికి సమాన విలువైన భూమి ఇచ్చేవరకు మా భూములు ఇవ్వమని ఎంతైనా ఉద్యమం చేస్తామని అంటున్నారు.ఈ సందర్భంగా శంషాబాద్ మాజీ జడ్పీటీసీ బూర్కుంట సతీష్,బీజేపీ జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్ లు రైతులకు సంగీభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, నర్ఖూడ రెవెన్యూ పరిధిలో రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం దాదాపు 50 ఎకరాల భూమి రైతులు కోల్పోతున్నారు. ఎలాంటి నోటీసులు రైతులకు ఇవ్వకుండా సర్వేలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.దీనికి రైతులు అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ చర్య వల్ల రైతులు పూర్తిగా రోడ్డుపైకి వస్తున్నారని అన్నారు.ఐదు పది గుంటలు ఉన్న రైతులు పూర్తిగా భూమి కోల్పోయి అయోమయ పరిస్థితిలోకి వెళ్తున్నారని అన్నారు. షాబాద్ నుండి శంషాబాద్ వరకు ముందే నిర్మాణంలో ఉన్న రోడ్డును పూర్తి చేయకుండా రేడియల్ రోడ్ అని రైతులను అయోమయ పరిస్థితిలోకి తెలంగాణ ప్రభుత్వం నెట్టేస్తుందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తూ అరాచక ప్రభుత్వాన్ని నడుపుతున్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు సరైన బుద్ధి చెప్తారని వారు అన్నారు.భూ నిర్వాసిత రైతులకు సరియైన భూపట్టాలని ఇచ్చిన తర్వాతనే రేడియల్ రోడ్డు పనులను చేపట్టాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు నాయకులు సొంత ఆస్తులు సంపాదించుకొని వారి సొంత ప్రయోజనాల కోసం రేడియల్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని ప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజలకు సరైన న్యాయం చేసి రేడియోలో నిర్వాసిత రైతులకు సమానమైన భూమిని కేటాయించిన తర్వాతనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఒకవేళ ప్రభుత్వం మొండి వైఖరిని అనుసరిస్తే ఎంతటికైనా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. రైతుల తరఫున పోరాటం కోసం తమ ప్రాణాలైనా అర్పిస్తామని వారు అన్నారు.నాలుగు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచినా ప్రకాష్ గౌడ్ కి గత పది రోజులుగా రైతులు కోర్రో మొర్రో అని మొత్తుకుంటూ ఉంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ చర్య పై ఎమ్మెల్యే వైఖరి ఏంటో తెలిపాలని డిమాండ్ చేశారు.రైతుల పక్షాన నిలబడాల్సిన ఎమ్మెల్యే మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే చొరవ తీసుకొని రైతుల ప్రాణాలు పోకుండా చూస్తూ ముఖ్యమంత్రి తో మాట్లాడి భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేపించాలని వారు డిమాండ్ చేశారు.అంతిమంగా రేడియల్ రోడ్డులో నష్టపోతున్న రైతులకు సరైన న్యాయం చేయాలని అన్నారు.

---

# నుమాయిష్‌కు రాకండి

### అగ్నిప్రమాదంతో సజ్జనార్ సూచన



హైదరాబాద్,**జనవరి 24 ,ప్రజావినికిడి,** నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

# మేడారం జాతరు భారీగా తరలుతున్న జనం

### 50 క ఓట్లతో భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు

ములుగు,**జనవరి 24 ,ప్రజావినికిడి,** : మేడారం జాతరలో సందడి నెలకొంది. భారీగా ప్రజలు తరలి వస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు మరోమూడు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తు న్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు.

# మేడారం దర్శించిన మంత్రి పొన్నం

## నిలువెత్తు బంగారం సమర్పణ




హైదరాబాద్,**జనవరి 24 ,ప్రజావినికిడి,** మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సమ్మక్క-సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు. మంత్రి పొన్నం నేరుగా గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు దండం పెట్టుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. తాజాగా మేడారం జాతర పరిసరాలకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు విడుదలయ్యాయి.

# రహదాని భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

సూర్యాపేట,**జనవరి 24 ,ప్రజావినికిడి,** ప్రతీ ఒక్కరూ రహదారి నిబంధనలను పాటించాలని చౌటుప్పల్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రినిటీ పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. క్షేమంగా ఇంటికి చేరాలన్న లక్ష్యంతో ప్రయాణం చేయాలన్నారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ పెట్టుకోకుండా ప్రయాణిస్తున్న వారికి  గులాబీ పూలు అందించి శిరస్త్రాణం ధరించాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్టు  ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని వివరించారు.  పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మధ కుమార్, ట్రినిటీ ఛైర్మన్  కృష్ణారావు పాల్గొన్నారు.సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గంజాయి గ్యాంగ్ హల్‌చల్

## ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులు



నిజామాబాద్,**జనవరి 24 ,ప్రజావినికిడి,**  నిజామాబాద్ నగర శివారులో గంజాయి గ్యాంగ్ హల్‌చల్ చేసింది. శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ సిబ్బందిని కారుతో ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్య తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆమె కిడ్నీలు దెబ్బతిన్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన అనంతరం పోలీసులు వాహనాన్ని వెంబడించి ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కానిస్టేబుల్ సౌమ్యను ఆస్పత్రిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు. మరోవైపు నిజామాబాద్ ఆబ్కారీశాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయం ముందు కానిస్టేబుళ్లు ధర్నా చేపట్టారు. గంజాయి ముఠా దాడిలో గాయపడిన సౌమ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మేడారంలో స్త్రీశక్తి షాపుల ఏర్పాటు

## నిత్యావసరాలు, ఆహార పదార్థాల స్టాల్స్

## రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులు



ములుగు,**జనవరి 24 ,ప్రజావినికిడి,**  మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించుటకు  ఇందిరా మహిళా శక్తి ద్వారా రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లోకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు. ఇందులో మేడారం చుట్టుపక్కల  ప్రాంతాల్లో 464  యూనిట్స్, మేడారం రాక పోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. మంత్రి శ్రీమతి దనసరి అనసూయ- సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా  ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్, ఇప్ప నూనె, కారం, పసుపు, మసాలా యూనిట్స్, రాగి జావ/టిఫిన్, రొట్టెల యూనిట్, మి÷-లలెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్, టీ స్టాల్స్, స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రీ విక్రయ స్టాల్స్ తో పాటు బేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్ డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహార, కిరాణా జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్ / కర్రీ అవుట్ లెట్, కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా  ఆయా కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

# ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు

**కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా**

**సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టీకరణ**



హైదరాబాద్,**జనవరి 24 ,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవ్వరినీ వదిలి పెట్టమని స్పష్టంచేశారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది చాలా దుర్మార్గమని.. దానిని రాజకీయ కక్ష్య అని అనడం సరికాదని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్‌ట్యాపింగ్ లో పాత్రధారులెవరో, సూత్రధారులెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.. దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తు జరిపించవద్దా.? అని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. ఫోన్.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్‌ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడారని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళిసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. కెటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్‌ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. ఃూఎః చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

-------------

# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?



**నగరిజనవరి 24 ,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు"గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు?రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు.ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు."మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# వేధింపులను తప్పుపడితే నోటీసులా

**ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తుతూనే ఉంటా  -సిట్ పోలీసుల నోటీసులపై మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్**




హైదరాబాద**జనవరి 24 ,ప్రజావినికిడి,**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావులను గంటల తరబడి దర్యాప్తు పేరిట వేధించడాన్ని తప్పుబడితే తనకు సిట్ నోటీసులు అందించడంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో ఖండించిన 12 గంటల లోపే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి సిట్ పోలీసులు నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో ఆధారాలతో సహా రిప్లై ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని వార్నింగ్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం నా హక్కు అని వెల్లడించారు. పోలీసుల వార్నింగ్‌లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా వ్యక్తిగత దూషణలు , చిల్లర భాషను వాడనని, అదేవిధంగా వాస్తవాలు దాచనని తెలిపారు. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కూడా ఆపనని వెల్లడించారు.రేవంత్ రెడ్డి ట్యాపింగ్ జరగడం మామూలే అని ఢిల్లీలో చెప్పినట్లుగా కూడా వార్తలున్నాయి. అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? అని ప్రశ్నించారు.

సిట్ ఛీఫ్ సజ్జనార్‌పై ఆంధ్ర ప్రదేశ్ లో నమోదైన కేసుల మీద మరో సిట్ వేయాలి అని డిమాండ్ చేసినట్లుగా నోటీసులో ఉందని , ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ఓటుకు నోటు కేసులో లైవ్ కెమెరాలో నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిన తరువాత, ఆంధ్ర ప్రదేశ్ నాయకుల ఫోన్లు తెలంగాణ ప్రభుత్వం, ఇంటలిజెన్స్ అధికారులు ట్యాప్ చేశారని 2015 జూన్ నెలలో ఆంధ్రలో అనేక పోలీసు స్టేషన్లలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేసులు నమోదయ్యాయని పత్రికల్లో చాలా వార్తలొచ్చాయి. ఆ సమయంలో ఆంధ్రలో కూడా ఒక సిట్ కూడా ఏర్పాటు అయ్యింది. నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం లో అధికారిగా సీపీ సజ్జనార్ పనిచేశారు అన్న అవగాహన తనకుందని అన్నారు. ప్రస్తుత ట్యాపింగ్ వ్యవహారం పై వేసిన రెండో తెలంగాణ సిట్‌కు ఛీఫ్ గా ఉండడం నైతికంగా కరెక్టు కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మరుగున పడిన విషయాలను ప్రజల ముందుకు తీసుకరావాల్సిన కనీస బాధ్యత తనపై ఉందన్నారు. ఈ విషయం మీకు నచ్చకపోతే వివరణ ఇవ్వాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పలు కుంభకోణాల మీద సిట్ వేయాలని డిమాండ్ చేశానని వివరించారు. తాను సజ్జనార్‌తో సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని వెల్లడించారు. గత రెండేళ్లుగా కేటీఆర్, హరీష్ రావు, మరెందరో బీఆర్ఎస్ నాయకులపై రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనలో తీవ్రమైన వ్యక్తిత్వ హననానికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ విషయంలో నిందితులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ట్యాపింగ్ పై చేసిన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఇంతవరకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. కనీసం తనకు అక్నాలె÷-జడ్మెంటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే నోటీసుల మీద నోటీసులు రావడం, మీడియా లీకులు, జర్నలిస్టుల, సోషల్ మీడియా ఆక్టివిస్టుల విచ్చలవిడి అరెస్టులు దేనికి సంకేతమని నిలదీశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన దర్యాప్తుపై గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ లైవ్ కామెంటరీ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

# టెండర్లు రద్దు చేయడమంటే..అవినీతి జరిగినట్లే

**అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు**

**సిఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు**

హైదరాబాద్,**జనవరి 24 ,ప్రజావినికిడి,**  బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బావమ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు?

నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు.

# తల్లిదండ్రులూ.....తస్మాత్ జాగ్రత్త !



**జనవరి 24 ,ప్రజావినికిడి,**
భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటుదేలలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంథపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్దతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

## పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి -ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు

న్యూఢిల్లీ, **జనవరి 24 ,ప్రజావినికిడి,**
దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు,



పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

## కెనడాను హెచ్చరించిన ట్రంప్



వాషింగ్టన్, **జనవరి 24 ,ప్రజావినికిడి,**
మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷–డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో÷–డలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

# గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ఆరుగురి అరెస్ట్



గుంటూరు**జనవరి 24 ,ప్రజావినికిడి,**
గుంటూరు పట్టాభిపురంలో ఓ వ్యభిచార ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఓ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.
పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పండరీపురం 5వ లైనులో కొంతకాలంగా ఆర్గనైజ్డ్ వ్యభిచారం జరుగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆ ఇంటిపై మెరుపు దాడి చేశారు.
ఈ దాడుల్లో ఒక నిర్వాహకుడు, ఇద్దరు విటులతో పాటు ముగ్గురు మహిళలను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,960 నగదు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఆరుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్



**జనవరి 24 ,ప్రజావినికిడి,**
భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమెతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఇరుపక్షాల సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.ఢిల్లీ విమానాశ్రయంలో ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాలైన భారత్, ఈయూల మధ్య పరస్పర విశ్వాసం, భాగస్వామ్య విలువలతో బంధం బలపడుతోందని భారత విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఎక్స్ లో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఈయూ విదేశాంగ విధాన చీఫ్ కజా కల్లాస్ కూడా ఢిల్లీకి వచ్చారు.ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఈయూ నేతల పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈయూ దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. బలమైన భారత్–ఈయూ భాగస్వామ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని, సరఫరా గొలుసులను పటిష్టం చేయగలదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు వస్తున్న ఈయూ నేతలు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్–ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య వాణిజ్యం, భద్రత, సాంకేతికత వంటి అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో పాటు భారత్–ఈయూ బిజినెస్ ఫోరమ్‌ను కూడా నిర్వహించనున్నారు.

# సాయిబాబాపై అనుచిత వ్యాఖ్యలు

## బిజెపి నేత మాధవీలతపై ఫిర్యాదు



హైదరాబాద్,**జనవరి 24 ,ప్రజావినికిడి,** :సినీనటీ, ఏపీ బీజేపీ నేత మాధవిలతపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు శిరిడి సాయి భక్తుల ఐక్య వేదిక ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంపై రామ చందర్ రావు మాట్లాడుతూ.. షిరిడి సాయి బాబాపై అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. మనోభావాలు దెబ్బ తీయడం సరికాదు.. బాబాపై వాఖ్యలకు బీజేపీకి సంబంధం లేదని తెలిపారు. సాయి బాబాపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మాధవీ లతకు సూచించారు. ఎవరు ఇలాంటి వాఖ్యలు చేసిన వారికి బీజేపీమద్దతు ఉండదు.. ఏకీభవించదని స్పష్టం చేశారు. ఎవరైనా సరే భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి శిరిడి సాయి బాబా ఐక్య వేదిక హెచ్చరికలు జారీ చేసింది. మంచికంటి ధనుంజయ,శిరిడి సాయి భక్త ఐక్య వేదిక అధ్యక్షుడు మాట్లాడుతూ.. సాయి బాబాపై లేనిపోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఆది సరికాదు.. సాయి బాబా ఆలయంలో జరిగేవి హిందూ పూజలే.. ఇంకేదో పూజలు కాదన్నారు. హిందువులను విడదీసే కుట్రలు చేయకండి.. బాబాను, బాబా భక్తులను హేళన చేయకండి అని కోరారు.

# శాంసన్ స్థానాన్ని ఇషాన్ భర్తీ చేసే అవకాశం

భారత స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ దాదాపు 3 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ టీమిండియాలో భాగమయ్యాడు. మొదటి టీ20 మ్యాచ్‌లో విఫలమయ్యాడు, కానీ రెండవ టీ20లో అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అతడి ఇన్నింగ్స్ సాధారణమని కొట్టిపారేయలేం. ఎందుకంటే ఇలాంటి ఇన్నింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మీద ఒత్తిడి పెంచుతాయి. జట్టులో అసలుసిసలైన వికెట్ కీపర్ బ్యాటర్ కోసం టీమిండియా చాలా ఏళ్ల నుంచి వెతుకుతోంది. మరోవైపు వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం ఎంపికైన ఆటగాళ్లు. కనుక శాంసన్ విఫలం కావడంతో బీసీసీఐ వరల్డ్ కప్ లో ఇషాన్ కిషన్ కు ఛాన్స్ ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. శుక్రవారం రాయ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని రెండవ టీ20లో ఇషాన్ కిషన్ కేవలం 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు, సంజూ శాంసన్ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలోనూ విఫలమయ్యాడు. అతను 2 మ్యాచ్‌లలో వరుసగా 10, 06 పరుగులు చేశాడు. ఇషాన్ ఈ ఇన్నింగ్స్ 2026 టీ20 ప్రపంచ కప్ లో జట్టు ఈక్వెషన్‌ను మార్చే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే వికెట్ కీపర్ బ్యాటర్ స్థానానికి తుది జట్టులో రేసులో ఉన్నానని ఇషాన్ కిషన్ సంకేతాలు ఇచ్చాడు. మరోవైపు శాంసన్ వరుస మ్యాచ్ లలో విఫలమవుతూ ఏదో రోజు పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడని విమర్శలు సైతం ఉన్నాయి. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ ఇద్దరూ టీ20 ప్రపంచ కప్ కోసం ఎంపికైన ఇండియా ఆటగాళ్లు అని తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ కంటే ముందు భారత్ ఆడే సిరీస్ న్యూజిలాండ్‌తో జరుగుతోంది. ఈ




టీ20 సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లలో ఇషాన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. రెండవ టీ20లో ఇషాన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఓపెనింగ్ చేసేందుకు శాంసన్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. ఈ ఫామ్‌తో ఇషాన్ కిషన్ టీ20 ప్రపంచ కప్‌లో ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయవచ్చు. లేదా శాంసన్ ను పక్కనపెట్టి ఇషాన్ కిషన్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా ఆశ్చర్యం అక్కర్లేదు. ఇషాన్ ఓపెనింగ్‌కు వస్తే, మిడిల్ ఆర్డర్‌లో శాంసన్‌కు చోటు కష్టం కావచ్చు. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్, దీని కారణంగా సంజుకు సరైన ప్రత్యామ్నాయంగా మారవచ్చు. ఈ పరిస్థితిలో శాంసన్ ప్రతి మ్యాచ్‌లోనూ రాణించక తప్పదు. రాబోయే ప్రపంచ కప్‌లో మరోసారి సంజూకు అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ ఉంది.

# ఇషాన్, సూర్య విధ్వంసానికి పాకిస్థాన్ రికార్డ్ బ్రేక్



రాయ్‌పుర్ టీ20లో భారత్ బ్యాటర్లు సృష్టించిన విధ్వంసానికి పలు ప్రపంచ రికార్డులు బద్దలయ్యాయి. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ టార్గెట్‌ను, టీమ్ఇండియా 3 వికెట్లు కోల్పోయి 15.2 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. యువ సంచనలం, పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ (76 పరుగులు, 237.50 స్ట్రైక్ రేట్) విధ్వంసాన్ని ప్రారంభించగా, కెప్టెన్ సూర్యకుమార్ (82 పరుగులు, 221.62 స్ట్రైక్ రేట్) కొనసాగించాడు. దీంతో భారత్ 28 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ నెగ్గింది. తాజా మ్యాచ్‌లో సూర్య, ఇషాన్, శివమ్ దూబే చెలరేగడంతో గతంలో పాకిస్థాన్ నెలకొల్పిన ఓ రికార్డ్ బద్దలైంది. దీంతో ప్రపంచ టీ20 చరిత్రలో భారత్ అరుదైన రికార్డ్ నెలకొల్పింది. టీ20 మ్యాచ్‌లో 200ం ఛేదనలో అత్యధిక బంతులు మిగిలుండగా నెగ్గిన జట్టుగా టీమ్ఇండియా (ఫుల్ మెంబర్ స్క్వాడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డ్ పాకిస్థాన్ పేరిట ఉండేది. 2025లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 205 పరుగుల టార్గెట్‌ను 24 బంతులు ఉండగా ఛేదించింది. తాజా మ్యాచ్‌తో పాక్ రికార్డ్‌ను భారత్ బ్రేక్ చేసింది. ఈ మ్యాచ్‌లో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా అరుదైన రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో న్యూజిలాండ్‌పై వేగవంతమైన అర్ధ సెంచరీ (21 బంతులు) సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డ్ కొట్టాడు. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డ్ ఓపెనర్ అభిషేర్ పేరిట ఉండేది. అతడు ఈ సిరీస్‌లోనే తొలి మ్యాచ్‌లో 22 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకొని రికార్డ్ నెలకొల్పగా, తాజా మ్యాచ్‌తో ఇషాన్ అది బ్రేక్ చేశాడు. టీ20ల్లో దూకుడుకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే కెప్టెన్ సూర్యకుమార్ కొన్ని నెలలుగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. దీంతో అతడిపై తీవ్ర ఒత్తిడి పడింది. అయితే ఈ సిరీస్‌లో మునుపటి ఫామ్ అందుకున్నాడు. తొలి మ్యాచ్‌లో 32 పరుగులు చేసిన సూర్య, ఇప్పుడు 82లి పరుగులు సాధించాడు. ఈ క్రమంలో సరిగ్గా 487 రోజుల తర్వాత సూర్య టీ20ల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ గ్యాప్‌లో 23 ఇన్నింగ్స్‌లు ఆడాడు. అందులో ఒక్కసారి కూడా 50 పరుగుల మార్క్ అందుకోలేదు. దీంతో వరల్డ్‌కప్ ముందు సూర్య ఫామ్‌లోకి వచ్చేశాడని ఫ్యాన్స్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.




# టీ20 ప్రపంచకప్పు నుంచి పాక్ తప్పుకుంటుందా..?

టీ-20 ప్రపంచకప్పు నుంచి బంగ్లాదేశ్‌ను తప్పిస్తూ ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తప్పుబట్టింది. అందుకు నిరసనగా టోర్నీని బహిష్కరించాలని యోచిస్తోంది. ప్రపంచకప్పులో పాల్గొనడంపై తమ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వెల్లడించారు. టోర్నీని బహిష్కరించాలా, లేదా పాల్గొనాలా అనే విషయాన్ని తమ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందు ఉంచుతామన్నారు. ప్రస్తుతం ప్రధాని స్వదేశంలో లేరని, వచ్చాక ఆయన సలహా తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని నఖ్వీ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వద్దంటే అప్పుడు ఐసీసీ మరో జట్టును ఆహ్వానిస్తుందని విమర్శించారు. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్ పెద్ద వాటాదారు అని, ఆ జట్టుకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఐసీసీ పక్షపాత నిర్ణయాలు తీసుకుందని నఖ్వీ ఆక్షేపించారు. పాకిస్థాన్, భారత్ కోసం వేదికలను మార్చి వారికి అనుకూలంగా వ్యవహరించినప్పుడు, బంగ్లాదేశ్ విషయంలో అలా ఎందుకు చేయలేదని నఖ్వీ ప్రశ్నించారు.

# స్మృతి మంధాన పెళ్లి రద్దుపై సంచలన ఆరోపణలు

టీమిండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ పెళ్లి రద్దు కావడం వెనుక అత్యంత దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై స్మృతి బాల్య మిత్రుడు విధాన మానే చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. నవంబర్ 23, 2025న మహారాష్ట్రలోని సాంగ్లీలో స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం ఘనంగా జరగాల్సి ఉంది. కానీ పెళ్లి రోజే ముహూర్తం ఆగిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అప్పట్లో స్మృతి తండ్రికి ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రిలో చేరడం వల్లే పెళ్లి వాయిదా పడిందని భావించారు. కానీ అసలు కారణం అది కాదని, పలాష్ ముచ్చల్ మోసం చేయడమేనని ఇప్పుడు తేలింది. స్మృతి మంధాన చిన్ననాటి



స్నేహితుడు విధాన మానే ఓ ఇంటర్వ్యూలో పలాష్‌పై సంచలన ఆరోపణలు చేశారు. “పెళ్లి వేడుకలు జరుగుతున్న సమయంలో పలాష్ మరో మహిళతో కలిసి పడకగదిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. ఆ దృశ్యాన్ని చూసి మేమంతా షాక్ అయ్యాం. ఆ సమయంలో అక్కడ ఉన్న భారత మహిళా క్రికెటర్లు ఆగ్రహంతో పలాష్‌ను చితకబాదారు” అని విధాన మానే వెల్లడించారు. కేవలం స్మృతిని మోసం చేయడమే కాకుండా, పలాష్ తన దగ్గర నుంచి కూడా భారీగా డబ్బులు వసూలు చేశాడని విధాన మానే ఆరోపించారు. ఒక సినిమా నిర్మిస్తానని చెప్పి పలాష్ తన దగ్గర రూ. 40 లక్షలు తీసుకున్నాడని, కానీ ఇప్పటివరకు సినిమా తీయలేదని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పెళ్లి రద్దు అయినప్పటి నుంచి పలాష్ తన ఫోన్ కాల్స్ ఎత్తడం లేదని, అతను ఓ పెద్ద మోసగాడని విధాన మానే మండిపడ్డారు. స్మృతి మంధాన కుటుంబం ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. పలాష్ పెళ్లి చేసుకుని సాంగ్లీలోనే స్థిరపడతాడని తాము ఆశించామని, కానీ అతని అసలు స్వరూపం బయటపడటంతో స్మృతి తండ్రి మనస్తాపానికి గురై అనారోగ్యం పాలయ్యారని సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మృతి ఈ చేదు జ్ఞాపకాల నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తోంది.

# ఒకే మ్యాచ్‌లో 5 ప్రపంచ రికార్డులు గల్లంతు

రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేశింది. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ బ్యాట్‌లతో విరుచుకుపడటంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు ఏకంగా ఐదు భారీ రికార్డులు బద్దలయ్యాయి. కివీస్ బౌలర్లు చుక్కలు చూడగా, భారత బ్యాటర్లు చరిత్ర తిరగరాశారు. భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో ఊచకోత కోశాడు. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, టీ20ల్లో న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన భారత ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. సరిగ్గా 48 గంటల క్రితమే అభిషేక్ శర్మ (22 బంతుల్లో 50) నెలకొల్పిన రికార్డును ఇషాన్ చెరిపేయడం విశేషం. సాధారణంగా పవర్ ప్లేలో ఓపెనర్లు మాత్రమే హాఫ్ సెంచరీలు సాధిస్తుంటారు. కానీ ఈ మ్యాచ్‌లో సంజు శాంసన్ త్వరగా అవుట్ కావడంతో వన్ డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, పవర్ ప్లే ముగిసేలోపే తన యాభై పరుగులు పూర్తి చేశాడు. తద్వారా పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ బాదిన తొలి నాన్ ఓపెనర్ భారత బ్యాటర్‌గా ఇషాన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో (ఫుల్ మెంబర్ జట్ల మధ్య) 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. 209 పరుగుల లక్ష్యాన్ని 28 బంతులు మిగిలి ఉండగానే టీమ్ ఇండియా పూర్తి చేసింది. గతంలో పాకిస్థాన్ (24 బంతులు మిగిలి ఉండగా 205 రన్స్ ఛేజ్) పేరిట ఉన్న రికార్డును భారత్ బద్దలు కొట్టింది. న్యూజిలాండ్ బౌలర్ జాక్ ఫౌల్క్స్ కు ఈ మ్యాచ్ ఒక పీడకల. కేవలం 3 ఓవర్లలోనే 67 పరుగులు సమర్పించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక కివీస్ బౌలర్ ఒకే మ్యాచ్‌లో ఇన్ని పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి.

# మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..



టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్‌తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. “రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది” అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు. ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

# ఎప్రిల్ 10న స్వయంభు విడుదల




యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా

**మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్**



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త చాప్టర్ ప్రారంభమైంది : సుస్మిత కొణిదెల



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ తార స్థాయిలో ఉంటుంది. ఆయన నుంచి సినిమా వస్తుందంటే చాలు... థియేటర్లు పండుగ వాతావరణంతో నిండిపోతాయి. అలాంటి అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్‌గా మారింది.సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే కామెడీ, మెగాస్టార్ మాస్ టైమింగ్, భావోద్వేగాలకు తగ్గ కథనం కలిసి సినిమాకు బలంగా నిలిచాయి. దీనికి తోడు విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించడం ప్రేక్షకులకు అదనపు ఆకర్షణగా మారింది.బాక్సాఫీస్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రాంతీయ చిత్రాల చరిత్రలోనే అరుదైన రికార్డులను నమోదు చేస్తూ, సంక్రాంతి సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

ఇక ఈ ఘన విజయం నిర్మాతలకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మించిన సుస్మిత కొణిదెల, తన నిర్మాణ సంస్థ 'గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. 'న్యూ చాప్టర్ బిగిన్స్' అంటూ సోషల్ మీడియా ద్వారా ఆఫీస్ ఫొటోలు షేర్ చేస్తూ, భవిష్యత్తులో ఈ బ్యానర్ నుంచి మరిన్ని భారీ సినిమాలు రాబోతున్నాయని సంకేతాలు ఇచ్చారు. షైన్ స్క్రీన్‌తో కలిసి ఈ సినిమాను నిర్మించిన గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, తొలి ప్రయత్నంలోనే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించింది.

# రాజాసాబ్ నుంచి సహనా సహనా వీడియో సాంగ్ విడుదల




సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహనా సహనా' ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్- నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినమా థియేటర్లలో ఆడుతోంది.

**'కమిటీ కుర్రోళ్లు' తర్వాత నిహారిక కొత్త సినిమా..**

# ఆకట్టుకుంటున్న 'రాకాస' గ్లింప్స్




'కమిటీ కుర్రోళ్లు' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత నిర్మాతగా నిహారిక కొణిదెల మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఆమె నిర్మాణ సంస్థ 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస' అనే సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.గ్లింప్స్ ప్రారంభంలో "ప్రతీ కథలో ఒక సమస్య, దాన్ని పరిష్కరించడానికి ఒక వీరుడు ఉంటాడు" అంటూ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో మొదలవుతుంది. ఆ వీరుడు తనేనంటూ సంగీత్ శోభన్ ఎలివేషన్ ఇచ్చుకోవడం ఆసక్తి రేపుతుంది. అయితే, ఆ వెంటనే కథ సెటైరికల్, కామెడీ టర్న్ తీసుకోవడంతో గ్లింప్స్ సరదాగా సాగుతుంది. దీన్నిబట్టి సంగీత్ శోభన్ తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించనున్నట్లు స్పష్టమవుతోంది.

మానస శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, నిహారికతో కలిసి ఉమేశ్‌కుమార్ బన్సల్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌ను ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.



# వివాదంలో 'బలగం' వేణు..!

'బలగం' వంటి సున్నితమైన, గుండెను తాకే చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దర్శకుడు, నటుడు వేణు యెల్దండి ఇప్పుడు తన రెండో సినిమా 'ఎల్లమ్మ'తో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలంగాణ సంస్కృతి, భక్తి భావాలను నేపథ్యంగా తీసుకుని రూపొందుతున్న ఈ పీరియాడిక్ డ్రామాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ను 'పర్శి' అనే పవర్‌ఫుల్ మాస్ పాత్రలో పరిచయం చేయడం ఇప్పటికే పెద్ద సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది.ఇలాంటి సమయంలో 'ఎల్లమ్మ' షూటింగ్‌కు సంబంధించిన ఓ తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. వేణు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫొటోలు అనుకోకుండా వివాదానికి దారి తీశాయి. ఆ ఫొటోల్లో తెలంగాణలోని ఒక పురాతన ఆలయ ప్రాంగణంలో షూటింగ్ జరుగుతున్నట్లు కనిపించగా, అక్కడ వేణు షూస్ వేసుకుని ఉండటం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.పవిత్రమైన దేవాలయ ప్రాంగణంలో షూస్ ధరించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అంటూ కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలంటూ సోషల్ మీడియాలో డిమాండ్లు మొదలయ్యాయి. దీంతో ఈ అంశంపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు.ఒక వర్గం మాత్రం వేణును సమర్థిస్తోంది. సినిమా షూటింగ్ సమయంలో భారీ లైటింగ్ సెటప్‌లు, ఎలక్ట్రికల్ వైర్లు, ఇతర సాంకేతిక పరికరాలు ఉండటంతో భద్రత కోసమే షూస్ వేసుకోవాల్సి వస్తుందని వారు వాదిస్తున్నారు. ఇది అవమానించే ఉద్దేశంతో చేసిన పని కాదని, పూర్తిగా సేఫ్టీ కారణాల వల్లే జరిగిందని చెబుతున్నారు.ఏదేమైనా, 'బలగం'తో అందరినీ ఒక్కటిగా చేసిన వేణు యెల్దండి, ఇప్పుడు 'ఎల్లమ్మ' షూటింగ్ ఫొటోల కారణంగా వివాదంలో చిక్కుకోవడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.




# దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613